**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.12.10.2018.**

**ఇళ్ళలో దొంగతనానికి పాల్పడిన మూడు కేసులలో ముద్దాయికి మూడు నెలలు జైలు శిక్ష**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని నున్న పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెంలు.353/2018, 360/2018 మరియు 361/2018 సెక్షన్ 457, 380 ఐ.పి.సి.** కేసులలో నిందితుడైన విజయవాడ, వాంబేకాలనీకి చెందిన గందసిరి రమేష్ అలియాస్ సమ్మెట రమేష్(23)పై ది.12.10.2018న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున మూడు కేసులలో నిందితునకు మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసులకు సంబంధించి విజయవాడ, వాంబే కాలనీకి చెందిన కొలుసు రాము అను అతను ది.25.06.2018న రాత్రి 10 గంటల సమయంలో ఇంటి డాబాపైన పడుకుని ఉండగా పై నిందితుడు గేటును దూకి ఇంటి తలుపులు బలవంతంగా తోసి ఇంటిలోని బంగారం మరియు నగదును దొంగిలించడం జరిగింది.

మరో కేసులో విజయవాడ, పాయకాపురం, శాంతీ నగర్‌కు చెందిన కుందేటి రామ కృష్ణ అను అతను ది.27.06.2018న రాత్రి సమయంలో డోరులు వేసుకుని ఇంటిలో నిద్రిస్తుండగా పై నిందితుడు తలుపులు బలవంతంగా తోసి ఇంటిలోని బంగారం మరియు నగదును దొంగిలించడం జరిగింది.

మరో కేసులో విజయవాడ, పాయకాపురం, శాంతీ నగర్‌కు చెందిన మాతా గోవిందమ్మ అను అమె ది.27.06.2018న రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి తలుపులు వేసి పడుకొనగా వెనుక వైపు డోరు దగ్గరకు వేసి ఉండటంలో పై నిందితుడు ఎవరకీ అనుమానం రాకుండా ఇంటిలోనికి ప్రవేసించి వెండి వస్తువులు మరియు సెల్‌ఫోన్‌ను దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనలపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నున్న పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, వాంబేకాలనీకి చెందిన గందసిరి రమేష్ అలియాస్ సమ్మెట రమేష్(23)ను ముదు కేసులలో నిందితుడిని ది.11.07.2018అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, వాంబేకాలనీకి చెందిన గందసిరి రమేష్ అలియాస్ సమ్మెట రమేష్(23)పై కేసు నిరూపించ బడటంతో, 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి పద్మ గారు, ఈ రోజు అనగా ది.12.10.2018న నిందితునకు మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---